


Happy 75th Independence Day

# క్రైమ్ మిర్రర్

Voice of Anti Corruption

తెలంగాణ జిల్లాలు

శుక్రవారం 8 -8-2025 | పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్


# వరలక్ష్మిరలక్ష్మి దేవిని కొలిచే స్త్రీల ఏకైక పండుగ 'వరలక్ష్మి వ్రతం'

- తమ కుటుంబాలకు లక్ష్మీదేవి అనుగ్రహం కలగడానికి జరుగుకునే పండుగ
- తెలిసి తెలియక చేసే పొరపాట్ల వలన వ్యతిరేక ఫలితాలు లభించే అవకాశం ఉంది



క్రైమ్ మిర్రర్, మహాదేవ్ పూర్ ప్రతినిధి

వరాలు యిచ్చే దేవతగా వరలక్ష్మీ దేవిని కొలుచే స్త్రీల ఏకైక పండుగ. శ్రావణమాసంలో పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారం నాడు జరుపుకుంటారు. స్త్రీలు తమ భర్తలతో కలిసి సుఖసంతోషాలతో జీవించడానికి, వారి కుటుంబాలకు లక్ష్మీదేవి అనుగ్రహం కలగడానికి జరుపుకునే పండుగ. తెలుగు పంచాంగం ప్రకారం శ్రావణ మాసం వ్రతాలకు, నోములకు విశిష్టమైనది. స్త్రీలు తమ సుమంగళితనం కోసం ఈ మాసంలో ఎన్నో నోములు చేస్తుంటారు. వాటిల్లో వరలక్ష్మి వ్రతం ముఖ్యమైనది. తెలుగు రాష్ట్రాల్లో దాదాపుగా అందరు మహిళలు వరలక్ష్మి వ్రతాన్ని ఘనంగా చేసుకుంటారు. అయితే లక్ష్మీదేవి అనుగ్రహం కోసం చేసే వరలక్ష్మి వ్రతంలో తెలిసి తెలియక చేసే పొరపాట్ల వలన వ్యతిరేక ఫలితాలు చోటు చేసుకునే ప్రమాదముంది. వరలక్ష్మీ వ్రతంలో ఏమి చేయాలి, ఏమి చేయకూడదు అనే విషయాలు తెలుసుకుందాం.

2లో

## అక్రమ గంజాయి రవాణా ముఠా అరెస్ట్

- నల్లగొండ డీఎస్పీ శివరాంరెడ్డి
- ఆంధ్రప్రదేశ్ ఒరిస్సా భార్డర్ నుండి తెలంగాణా మీదుగా ఢిల్లీకి రవాణా.
- కోటి రూపాయల విలువ గల 250 కిలోల గంజాయి, రెండు కార్లు, ఆరు సెల్ ఫోన్లు స్వాధీనం.
- సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్పీ శరత్ చంద్రపవార్.

2లో

## భూభారతి సదస్సు దరఖాస్తులపై సమీక్ష

క్షేత్రస్థాయి పరిశీలనతో సత్వరం సమస్యలను పరిష్కరించాలి

రేషన్ కార్డు దరఖాస్తులు పెండింగ్‌లో లేకుండా చూడాలి

రెవెన్యూ సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలి

నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

2లో

# వరలక్ష్మిరలక్ష్మి దేవిని కొలిచే స్త్రీల ఏకైక పండుగ 'వరలక్ష్మి వ్రతం'

**ముందే అన్ని సిద్ధంచేసుకోవాలి**

అమ్మవారి మండపానికి అవసరమైన అరటి పిలకలు, మామిడాకులు, అమ్మవారి రూపు, పళ్ళు, పూలు, కొబ్బరికాయ, పసుపు, కుంకుమ, గంధం, ఇతర పూజ సామాగ్రి ముందురోజే సిద్ధం చేసుకుంటే సమయం కలిసి వస్తుంది.

**ఇది చేయవద్దు..**

ఇక పండుగ రోజు వ్రతం చేసుకునే మహిళలు తలంటు స్నానం చేయకూడదు. అంటే తలారా స్నానం చేయాలి కానీ తలకు నూనె అంటుకుని స్నానం చేయరాదు. ఈ విషయాన్ని తప్పకుండా గుర్తుంచుకోవాలి.

**నూతన వస్త్రధారణ**

వ్రతం చేసేటప్పుడు నూతన వస్త్రాలు ధరించి చేస్తే మంచిది. నూతన వస్త్రాలు లేకపోతే పట్టు వస్త్రాలు ధరించి పూజ చేసుకోవచ్చు. కొంతమంది పూజ పూర్తయ్యేవరకు మడి వస్త్రాలతోనే ఉంటారు. ఇది కూడా మంచిదే! పూజా సమయంలో ఎట్టి పరిస్థితుల్లో నలుపు రంగు వస్త్రాలు మాత్రం ధరించకూడదు.

**నైవేద్యం తయారీ**

వరలక్ష్మీ వ్రతం రోజు అమ్మవారికి 5 నుంచి 21 వరకు వారి వారి ఇంటి ఆనవాయితీని అనుసరించి ప్రసాదాలను నివేదించాల్సి ఉంటుంది. ఇలాంటప్పుడు ప్రసాదాలను ముందుగానే తయారు చేసి పూజ సమయానికి సిద్ధంగా ఉంచుకుంటే మంచిది. వీలైనంత వరకు ఇంట్లో శుచిగా, శ్రద్ధగా తయారు చేసిన ప్రసాదాలను నివేదిస్తే మంచిది.

**వరలక్ష్మిపూజలో ఈ పొరపాట్లు వద్దు!**

అన్ని సిద్ధం చేసుకుని పూజ చేసుకోవడం మొదలు పెట్టిన తర్వాత 'అది మర్చి పోయాం, ఇది మర్చి పోయాం' అని తరచుగా పూజ దగ్గర నుంచి లేవకూడదు. ఒకసారి ఆచమనం చేసి పూజ మొదలు పెట్టిన తర్వాత ఇక మధ్యలో లేవకూడదు. నివేదన, మంత్రపుష్పం, మంగళ హారతి పూర్తయ్యాక మాత్రమే పూజ నుంచి పైకి లేవాలి.



# సైబరాబాద్ సిపి ఆదేశాలమేర ఇంటి వద్దకే ఎఫ్ఐఆం

**ప్రయోగాత్మకంగా బాలానగర్ పిఎస్ లో అమలు**

**బాలానగర్, ఆగస్ట్ 07 (క్రైమ్ మిర్రర్) :** సాధారణంగా ప్రాథమిక సమాచార నివేదిక (ఎఫ్ఐఆర్) కోసం ఫిర్యాదుదారులు పోలీసుస్టేషన్ల చుట్టూ తిరుగుతూ ఉండటం మనం చూస్తుంటాం. సైబరాబాద్ సిపి అవినాష్ మొహంతి, ఐపీస్, ఆదేశాల మేరకు బాలానగర్ పోలీస్ స్టేషన్ పరధిలో సీఐ నర్సింహా రాజు నేతృత్వంలో ప్రయోగాత్మకంగా వయవృద్ధుల ఫిర్యాదు పై ఎఫ్ఐఆర్ నమోదుచేసి పోలీస్ స్టేషన్ నుంచి సీఐ నర్సింహా రాజు, ఎస్ఐ సరితా పటేల్ రెడ్డి, వినోద్ తో కలిసి నేరుగా ఫిర్యాదుదారులు ఇంటికి వెళ్లి వాటిని గురువారం అందజేశారు. ఆశ్చర్యపోయిన ఫిర్యాదుదారులు, గమనించిన స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. సైబరాబాద్ సిపికి, బాలానగర్ సీఐ నర్సింహా రాజుకు, పోలీస్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సీఐ నర్సింహా రాజు మాట్లాడుతూ న్యాయం కోసం పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పాటు ఎఫ్ఐఆర్ కాపీ కోసం అనేకసార్లు చక్కర్లు కొట్టాల్సిన అవసరం లేకుండా చూసేందుకు వయోవృద్ధులు,



వికలాంగులు ఇచ్చిన ఫిర్యాదులను పరిశీలించి, ఎఫ్ఐఆర్ నమోదుచేసి వారి ఇళ్లకు వెళ్లి అందిస్తే ప్రజలకు పోలీసు వ్యవస్థపై నమ్మకం మరింత విశ్వాసం పెంచాలనే ఉద్దేశంతో ఈ విధానానికి శ్రీకారం చుట్టామన్నారు. అంతేకాక సున్నితమైన కేసులకు సంబంధించిన ఎఫ్ఐఆర్‌లు మఫ్టీలో ఇంటికి వెళ్లి ఎఫ్ఐఆర్ అందజేస్తామని వివరించారు.

# భూభారతి సదస్సు దరఖాస్తులపై సమీక్ష

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** నాగర్ కర్నూల్ జిల్లా వంగూరు మండల తహసీల్దార్ కార్యాలయాన్ని గురువారం జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఇటీవల నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సులో రైతులు చేసిన దరఖాస్తుల పరిణామాలపై తహసీల్దార్‌ను ప్రశ్నించారు. వచ్చిన దరఖాస్తులలో ఆయా మాడ్యుల్స్ లో ఎన్ని అర్జీలు పరిష్కరించారు.. ఎన్ని పెండింగ్ లో ఉన్నాయి.. ఎంతమందికి నోటీసులు ఇచ్చారు.. క్షేత్రస్థాయి పరిశీలన ప్రక్రియ పూర్తయ్యిందా తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. భూభారతి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, ఆర్జీల పరిష్కారంలో జాప్యం జరుగకుండా రోజువారీగా దరఖాస్తుల పరిశీలనను పర్యవేక్షిస్తూ, వేగవంతంగా వాటిని పరిష్కరించేందుకు చిత్తశుద్ధితో కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన ప్రతి ఫిర్యాదును శాశ్వతంగా పరిష్కరించడానికి అధికారులు కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. కేవలం కార్యాలయంలోనే కాకుండా క్షేత్రస్థాయిలో ప్రత్యక్ష పరిశీలన ద్వారా దరఖాస్తుల స్థితిని తెలుసుకొని ఆ ఆధారంగా తక్షణ నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. వాస్తవికతకు దగ్గరగా ఉండే విధంగా వ్యవస్థపై ప్రజలకు నమ్మకం కలిగేలా పరిపాలన కొనసాగించాల్సిన బాధ్యత రెవెన్యూ అధికారులపై ఉందని స్పష్టం చేశారు. నూతనంగా వస్తున్న రేషన్ కార్డుల దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ అన్నారు.



ఈ దరఖాస్తులు ఏవీ పెండింగ్‌లో ఉండకూడదని, వ్యవస్థను వేగవంతంగా నడిపి ప్రజలకు వేగంగా సేవలు అందించాలన్నారు. రేషన్ కార్డులకు వచ్చే దరఖాస్తులను పరిశీలించి అర్హులైన వారి అందరికీ రేషన్ కార్డులు అందించాలని, దరఖాస్తులను పెండింగ్లో ఉంచొద్దని కలెక్టర్ స్పష్టం చేశారు. మండలంలో రెవెన్యూ సంబంధిత సమస్యలు ఎదుర్కొంటున్న ప్రజలు కార్యాలయాలను ఆశ్రయిస్తున్న సమయంలో, అక్కడి సిబ్బంది అందుబాటులో ఉండి వారికి సకాలంలో సమాధానాలు ఇవ్వాలన్నారు. ప్రతి సమస్యను నిర్లక్ష్యం చేయకుండా, ప్రజల విజ్ఞప్తులను ప్రభుత్వ విధానాల ప్రకారం పరిష్కరించేలా రెవెన్యూ అధికారులు చొరవ చూపాలని కలెక్టర్ అన్నారు.

# సైబరాబాద్ సిపి ఆదేశాలమేర ఇంటి వద్దకే ఎఫ్ఐఆర్

**ప్రయోగాత్మకంగా బాలానగర్ పిఎస్ లో అమలు**

**బాలానగర్, ఆగస్ట్ 07 (క్రైమ్ మిర్రర్) :** సాధారణంగా ప్రాథమిక సమాచార నివేదిక (ఎఫ్ఐఆర్) కోసం ఫిర్యాదుదారులు పోలీసుస్టేషన్ల చుట్టూ తిరుగుతూ ఉండటం మనం చూస్తుంటాం. సైబరాబాద్ సిపి అవినాష్ మొహంతి, ఐపీస్, ఆదేశాల మేరకు బాలానగర్ పోలీస్ స్టేషన్ పరధిలో సీఐ నర్సింహా రాజు నేతృత్వంలో ప్రయోగాత్మకంగా వయవృద్ధుల ఫిర్యాదు పై ఎఫ్ఐఆర్ నమోదుచేసి పోలీస్ స్టేషన్ నుంచి సీఐ నర్సింహా రాజు, ఎస్ఐ సరితా పటేల్ రెడ్డి, వినోద్ తో కలిసి నేరుగా ఫిర్యాదుదారులు ఇంటికి వెళ్లి వాటిని గురువారం అందజేశారు. ఆశ్చర్యపోయిన ఫిర్యాదుదారులు, గమనించిన స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. సైబరాబాద్ సిపికి, బాలానగర్ సీఐ నర్సింహా రాజుకు, పోలీస్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సీఐ నర్సింహా రాజు మాట్లాడుతూ న్యాయం కోసం పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పాటు ఎఫ్ఐఆర్ కాపీ కోసం అనేకసార్లు చక్కర్లు కొట్టాల్సిన అవసరం లేకుండా చూసేందుకు వయోవృద్ధులు, వికలాంగులు ఇచ్చిన ఫిర్యాదులను పరిశీలించి,



ఎఫ్ఐఆర్ నమోదుచేసి వారి ఇళ్లకు వెళ్లి అందిస్తే ప్రజలకు పోలీసు వ్యవస్థపై నమ్మకం మరింత విశ్వాసం పెంచాలనే ఉద్దేశంతో ఈ విధానానికి శ్రీకారం చుట్టామన్నారు. అంతేకాక సున్నితమైన కేసులకు సంబంధించిన ఎఫ్ఐఆర్‌లు మఫ్టీలో ఇంటికి వెళ్లి ఎఫ్ఐఆర్ అందజేస్తామని వివరించారు.



# ట్రాఫిక్ నిబంధనలు పాటించిన మహిళలకు ఏసిపి చీరలు కానుక

**పెద్దపల్లి జిల్లా క్రైమ్ మిర్రర్ ఆగస్టు 7 న్యూస్ :** ట్రాఫిక్ నిబంధనలు పాటించిన మహిళలకు రామగుండం ట్రాఫిక్ పోలీస్ వారి ఆధ్వర్యంలో హెల్మెట్ ధరించిన మహిళలకు గిఫ్ట్ పంపిణీ కార్యక్రమం స్థానిక మున్సిపల్ జంక్షన్ వద్ద ఏసిపి సార్ %ఎష్ట్ర%. శ్రీనివాస్ ఆధ్వర్యంలో రామగుండం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ %దీ%. రాజేశ్వరరావు గారి మరియు %+%. హరి శేఖర్ సార్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ మరియు ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది వాహనదారులు హెల్మెట్ ధరించి నడిపిన మహిళలకు ఏసిపి గారి ఆధ్వర్యంలో గిఫ్ట్ పంపిణీ కార్యక్రమం జరిగింది. ఏసిపి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలని కారు నడిపేటప్పుడు సీట్ బెల్ట్ పెట్టుకోవాలని వాహనానికి సంబంధించిన పత్రాలు ఉండాలని త్రిబుల్ రైడ్ సిగ్నల్ జంప్ లు చేయరాదని స్పీట్ డ్రైవింగ్ చేయరాదని ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలనిడ. మద్యం తాగి వాహనం నడప రాదని వారిపై చట్టపరమైన చర్య తీసుకోబడుతుందని ఏసిపి తెలియజేసినారు. హెల్మెట్ ధరించి వాహనం నడిపిన మహిళలు మరికొందరికి ఆదర్శంగా ఉండాలని ట్రాఫిక్ పోలీస్ వారు ఫైన్ కొట్టడమే కాదు ట్రాఫిక్ రూల్ పాటించిన వారికి గిఫ్ట్ పంపిణీ కార్యక్రమం ప్రజలలో మార్పు రావాలని ఈ కార్యక్రమం చేయడం జరిగింది.



# తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం...!

**జగిత్యాల జిల్లా బ్యూరో (క్రైమ్ మిర్రర్):** గొల్లపల్లి మండలం ఇబ్రహీం నగర్ సెక్టార్ తిరుమలపూర్(%వీ%) గ్రామంలో పిల్లలకు అక్షరాభ్యాసాలు చేయడం జరిగింది తల్లులకు బిడ్డ పుట్టిన గంటలోపు ముర్రుపాలు పట్టించాలని తల్లిపాలు బిడ్డకు మొదటి టీ కాగా పనిచేస్తుంది తల్లిపాలు తొందరగా జీర్ణం అవుతాయి పాలలో అనేక రకాల పోషకాలు విటమిన్లు ఉంటాయి తల్లిపాలు ఇవ్వడం వలన తల్లికి బిడ్డకు క్షేమం బిడ్డకు ఆరు నెలల వయసు నిండేదాకా ఎటువంటి ఆహార పదార్థాలు ద్రవ పదార్థాలు ఇవ్వకూడదు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని చెప్పడం జరిగింది తల్లిపాలు ఇవ్వడం వలన తల్లి రొమ్ము క్యాన్సర్ బారిన పడకుండా ఉంటుంది ఆరు నెలలు నిండిన తర్వాత అనుబంధ పోషకాహారంతో పాటు రెండు సంవత్సరాల వయసు నిండే వరకు తల్లిపాలు కొనసాగించాలి తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సిడిపిఓ వీరలక్ష్మి మేడం సూపర్వైజర్ జ్యోతి, అంగన్వాడీ టీచర్ సుశీల %మీనూ% అమూల్య,ఆశ కార్యకర్త జమున ఆయా తల్లులు పిల్లలు పాల్గొనడం జరిగింది.

# గీత కార్మికులకు 'కాటమయ్య రక్ష' కిట్లు పంపిణీ

- చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య
- రామన్నపేట సర్కిల్ ఎక్సైజ్ సిఐ బాలాజీ నాయక్

**చౌటుప్పల్, ఆగస్టు 07, (క్రైమ్ మిర్రర్):** చౌటుప్పల్ మండలం, స్వాములవారి లింగోటం గ్రామంలో రామన్నపేట సర్కిల్ ఎక్సైజ్ సిఐ బాలాజీ నాయక్ ఆధ్వర్యంలో కాటమయ్య కిట్ల పంపిణీ కార్యక్రమం గురువారం నిర్వహించారు. అనంతరం బాలాజీ నాయక్ మాట్లాడుతూ... తాటి చెట్టు ఎక్కే సమయంలో ప్రమాదవశాత్తు కాలు జారడం, మోకు పట్టు తప్పడం, కాళ్లకు ఉన్న బంధాలు తెగిపోవడం తదితర కారణాలతో కల్లు గీత కార్మికులు ప్రమాదాల బారినపడి చనిపోయిన ఘటనలు అనేకం ఉన్నాయని అన్నారు. ఈ ప్రమాదాలతో గీత కార్మికుల వెన్నుపూస, కాళ్లు, చేతులు విరిగిపోయి ఎన్నో కుటుంబాలు వీధినపడ్డాయని అన్నారు. ఈ సమస్య నుంచి గీతా కార్మికులను కాపాడేందుకు ప్రభుత్వ నిర్ణయించిందని అన్నారు. అధునాతన మోకులను ప్రత్యేకంగా తయారు చేయించి 'కాటమయ్య కిట్టు' పేరుతో బీసీ సంక్షేమం, అబ్కారీ శాఖల ద్వారా గీత కార్మికులకు పంపిణీ చేయిస్తుందని అన్నారు. ఆయా శాఖల అధికారులు కిట్లను ఎలా వినియోగించాలో కూడా లబ్ధిదారులకు అవగాహన కల్పిస్తున్నారని అన్నారు. అనంతరం చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య మాట్లాడుతూ... బీసీ సంక్షేమ శాఖలోని తాటి టాపర్స్ కో ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా లబ్ధిదారులకు కిట్ల ను పంపిణీ చేయడం ఆనందంగా ఉందన్నారు. రాష్ట్రంలోని కల్లుగీత కార్మికుల రక్షణ కోసం ప్రభుత్వం ప్రత్యేక కిట్ సిద్ధం చేసింది. తాటి, ఈత చెట్లు ఎక్కే క్రమంలో ప్రమాదాల భారిన పడకుండా ఉండేందుకు కాటమయ్య రక్షణ కవచం పేరుతో పంపిణీ చేస్తుందని అన్నారు. బీసీ కార్పొరేషన్ ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా గౌడన్న లకు పంపిణీ చేస్తున్న కిట్లను హైదరాబాద్ ఐఐటీతో కలిసి ఓ ప్రైవేట్ సంస్థ తయారు చేస్తుందని తెలిపారు. ప్రమాదవశాత్తు తాటిచెట్లపై నుంచి కిందపడకుండా ఆ పరికరాల్లోని అత్యాధునిక సాంకేతికతను వినియోగించారు. 6



పరికరాలుండే ఆ కిట్‌లో తాడు, క్లిప్పులు, హ్యాండిల్స్, స్లింగ్‌బ్యాగ్, లెగ్‌లూప్ వంటివన్నీ వేర్వేరుగా ఉంటాయనీ అన్నారు. ప్రస్తుతం గీత కార్మికులు ఉపయోగిస్తున్న మోకు తరహాలోనే సులువుగా తాళ్లు ఎక్కేందుకు ఆ కిట్టు దోహదపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పబ్బు రాజు గౌడ్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, సింగిల్ విండో వైస్ చైర్మన్ చేన్నగొని అంజయ్య గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు బోయ దేవేందర్, మున్సిపల్ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్, మాజీ సింగల్ విండో చైర్మన్ వెల్గ రాజశేఖర్ రెడ్డి, మాజీ సర్పంచ్ గుండు మల్లయ్య, మోగుదాల రమేష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ గీత సహకార సంఘం అధ్యక్షుడు ఎర్ర జంగయ్య గౌడ్, నాయకులు బొడిగె ఆనంద్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చేవెల్లి శివకృష్ణ, దేవాలయ కమిటీ చైర్మన్ కుర్నాల వెంకటేశం, మండల ప్రధాన కార్యదర్శి ఎర్ర విక్రమ్ గౌడ్, మాజీ ఉపసర్పంచ్ గంగాపురం గంగాధర్ గౌడ్, ఇందిరమ్మ కమిటీ సభ్యుడు గంగాపురం నరహరి, రాచకొండ నరసింహ, గౌడ్, చేగురీ దేవేందర్, దేశగోని రమేష్ యాదవ్, ఎక్సైజ్ ఎస్సైలు శివకృష్ణ, శంకర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాలమాకుల నరసింహ, మదగోని శేఖర్, జాల మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# చౌటుప్పల్ పరిశుభ్రత పచ్చదనంతో వెల్లువిరియాలి

**- ప్రిన్సిపల్, డైరెక్టర్ డాక్టర్ ఉజ్జిని మంజుల**

**చౌటుప్పల్, ఆగస్టు 07, (క్రైమ్ మిర్రర్):** చౌటుప్పల్ మండలం పరిశుభ్రత, పచ్చదనం వెల్లువిరియాలనే సదుద్దేశంతో చౌటుప్పల్ పురపాలక సంఘం సౌజన్యంతో పట్టణ కేంద్రంలోని ట్రినిటీ పాఠశాల విద్యార్థులు పట్టణంలోని టీఎస్ ఆర్టీసీ ప్రాంగణం నందు గురువారం వేల మొక్కలను నాటారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం గౌడ్ పాల్గొని మొక్కలు నాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... విద్యార్థినీ, విద్యార్థులకు ఈ దశ నుంచే సమాజం పట్ల అవగాహన చెట్ల పెంపకంలో మెలకువలు నేర్పడం ట్రినిటీ పాఠశాల విద్యా సంస్థకే సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనడం తన అదృష్టంగా భావిస్తున్నాను అన్నారు. కాంగ్రెస్ మునుగోడు నియోజకవర్గం ఇంచార్జ్ పబ్బు రాజు గౌడ్ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థినీ, విద్యార్థులతో కలిసి ఉత్సాహంగా మొక్కలు నాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... నేటితరం పిల్లలకు తల్లిదండ్రులు ఇవ్వదగినది మంచి వాతావరణమని అన్నారు. ప్రకృతితో మెలగాల్సిన విధానం, సమాజం పట్ల సరైన అవగాహన కల్పించడం



పిల్లలకు చిన్నతనం నుంచే నేర్పించాలని సూచించారు. పర్యావరణ హితం కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించే బాధ్యత తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పురపాలక కాంగ్రెస్ ఇంచార్జ్ సుర్వి నరసింహ గౌడ్, బస్టాండ్ ఇంచార్జ్ టిఎస్ ఆర్టిసి అధికారులు, పట్టణ ప్రముఖులు, ట్రినిటీ విద్యా సంస్థల చైర్మన్ కేవీబి కృష్ణారావు, ప్రిన్సిపల్ డైరెక్టర్ డాక్టర్ ఉజ్జిని మంజుల, విద్యార్థినీ, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

# చౌటుప్పల్ పోలీస్ స్టేషన్‌లో రక్షాబంధన్ వేడుకలు

**చౌటుప్పల్, ఆగస్టు 07, (క్రైమ్ మిర్రర్):** భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ చౌటుప్పల్ మండలం కమిటీ ఆధ్వర్యంలో చౌటుప్పల్ పట్టణ పోలీస్ స్టేషన్ లో చౌటుప్పల్ ఏసిపి మధుసూదన్, సిఐ మన్మథ కుమార్ లకు రాఖీ కట్టి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... అమ్మాయిలకు ఎప్పుడు రక్షణ కల్పించాలని చిన్నతనంలోనే బాల్య వివాహాలు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని అన్నారు. విద్యను కొనసాగించే విద్యార్థినీల పైన దాడులను అరికట్టాలని కోరారు. అమ్మాయిలపై జరుగుతున్న దాడులను అరికట్టడానికి షీ టీం ను మరింతగా పటిష్టం చేయాలని అన్నారు. రాష్ట్రంలో నిత్యం ఏదో ఒక మూలన ఆడవాళ్లపై అత్యాచారాలు, హింస కొనసాగుతూనే ఉన్నాయని అన్నారు. ఇలాంటి ఘటనలకు కారణం విచ్చలవిడిగా పెరిగిన మద్యం వ్యాపారమే అని వీటిపై వచ్చే డబ్బును ప్రభుత్వం మూటలు కట్టుకుంటోంది గానీ మద్యం మత్తులో జరుగుతున్న దారుణాలను మాత్రం కనిపెట్టడం లేదన్నారు. చట్టాలు ఎన్ని వచ్చినా మహిళలపై, చిన్నారులపై అత్యాచారాలు, లైంగిక వేధింపులు ఆగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి తిగుళ్ళ శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షులు దోనూరు శ్రావణ్ నాయకులు శ్రీవల్లి, అఖిల, అక్షయ, శ్రావ్య, ప్రవీణ్, ఆకాష్, నరేందర్, చందు, ప్రసాద్, వంశీ పాల్గొన్నారు.

# మహేశ్వరంలో ఏబీవీపీ విద్యార్థి పరిషత్ నగరసభ

**ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర సమైక్య కార్యదర్శి కందడి శ్రీరామ్ వీరపట్నం జిల్లా కన్వీనర్ శివకృష్ణ**
**మహేశ్వరం నగర అధ్యక్షులుగా శ్రీనివాస్ ఎన్నిక**

**మహేశ్వరం ప్రతినిధి (క్రైమ్ మిర్రర్) :** ఖమహేశ్వరం మండల కేంద్రంలో అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ మహేశ్వరం శాఖ ఆధ్వర్యంలో నగరసభ నిర్వహించారు.నూతన నగర కార్యవర్గం ఎన్నుకోవడం జరిగింది.అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ మహేశ్వరం నగర కార్యదర్శిగా రాజేష్ ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర సమైక్య కార్యదర్శి కందడి శ్రీరామ్ వీరపట్నం జిల్లా కన్వీనర్ శివకృష్ణ,జాతీయ పునర్నిర్మాణమే లక్ష్యంగా జ్ఞానం, శీలం,ఏకత, సిద్ధాంతాలతో జాతీయ భావాలు నింపుతున్న అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ 1949జూలై 9న ఏర్పడి 75సంవత్సరాలకాలంగా దేశంలో విద్యార్థుల మధ్య ఉన్నదని అన్నారు విద్యారంగ సమస్యల పరిష్కారమే కాకుండా దేశంలో విద్యార్థుల మధ్య ఉన్నది అన్నారు విద్యారంగ సమస్యలు పరిష్కారమే కాకుండా దీక్ష భక్తిని పెంచే మరెన్నో ఉద్యమాలు చేస్తూ ప్రపంచం లోనే అతిపెద్ద విద్యార్థుల సంస్థ నిలిచిందని అన్నారు మహేశ్వరం నగర అధ్యక్షులుగా శ్రీనివాస్ సార్ మహేశ్వరం నగర కార్యదర్శిగా రాజేష్



నియమితులైనారు.నగర ఉపాధ్యక్షులుగా స్వాతి, హర్ష, నిఖిల్, నగర జాయింట్ సెక్రటరీ సయీద్, ప్రణీత్, అభిలాష్, మనీషా,స్టూడెంట్ ఫర్ సేవ శ్రీకాంత్ ,స్టూడెంట్ ఫర్ డెవలప్మెంట్ ధనుష్ .సోషల్ మీడియా కన్వీనర్ రోహిత్,కేహిల్ కన్వీనర్ అర్జున్ , నగర కార్యవర్గం ఉదయ్ ,భాను, సాయి కార్తీక్,మనీష్,ఈ కార్యక్రమం లో విద్యార్థుల పాల్గొన్నారు.

# ఆచార్యజయశంకర్ కలను నిజం చెయ్యాలి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సయ్యద్అన్వర్లిఆధ్వర్యంలో జయంతి వేడుకలు

**పెద్దపల్లి జిల్లా క్రైమ్ మిర్రర్ ఆగస్టు 7 న్యూస్ :** మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్, లికమాన్ పూర్ : ప్రొఫెసర్ జయశంకర్ సార్ చిరవంచ కల అయిన ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర కలను కాంగ్రెస్ పార్టీ సాకారం చేసిందని మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్, అన్నారు తర్వాత ఆచార్యజయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు తరువాత మండల కాంగ్రెస్ అధ్యక్షులు సయ్యద్ అన్వర్ లు అన్నారు. తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా బుధవారం కమాన్ పూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సయ్యద్ అన్వర్ ఆధ్వర్యంలో జయంతి వేడుకలను నిర్వ ఇంట్లో నా అదృష్టమని. ఇందులో భాగంగా జయశంకర్ చిత్రపటానికి వారు పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ ఇనగంటి భాస్కరరావు, కాంగ్రెస్ పార్టీ



నాయకులు ఎల్లే రామ్మూర్తి, మల్యాల తిరుపతి, దాసరి గట్టయ్య, అబ్దుల్ రఫీక్, బొంపల్లి రాజయ్య, బొల్లపల్లి శంకర్ గౌడ్, కిషన్ రెడ్డి, అనవేన లక్ష్మీరాజం, పిల్లి శేఖర్, కుక్క రవి, గడ్డం బాపు, ఎరుకల బాబురావు, తీగల సమ్మయ్య, బోనాల సత్యం, రామస్వామి, గెల్లి లింగయ్య, చాట్ల గట్టయ్య, మల్యాల మహేష్, రఫీక్ సోహెల్ తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ అరుణాశ్రీఆధ్వర్యంలోఆచార్య జయశంకర్ జయంతి.

**పెద్దపల్లి జిల్లా క్రైమ్ మిర్రర్.న్యూస్ ఆగస్టు 7 :** ఆచార్య జయశంకర్ జయంతి పురస్కరించుకొని రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) , కమిషనర్ జె. అరుణ శ్రీ ఆయన చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామన్ , ఆర్ . ఓ ఆంజనేయులు , అక్కౌంట్స్ ఆఫీసర్ రాజు , టి పి ఓ నవీన్ , సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్ , ఆర్ ఐ లు శంకర్ రావు , ఖాజా , మెప్మా టి ఎం సి మౌనిక , సి ఓ లు , మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు. 2. వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా బుధవారం ఏర్పాటు చేసిన అవగాహనా పర్యటనలో రామగుండం నగర పాలక సంస్థ పారిశుధ్య సిబ్బంది , మెప్మా అమృత మిత్రలు మల్కాపూర్ ఎఫ్ ఎస్ టి పి ( ఫీకల్ స్లడ్జ్ ట్రీట్మెంట్ ప్లాంట్ ) సందర్శించారు. ప్లాంట్ నిర్వాహకులు మల వ్యర్థాలను రీ సైక్లింగ్ చేసే విధానాలను వివరించారు . కాగా వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక భాగంగా ముబారక్ నగర్ లో పిచ్చి చెట్లు తొలగించారు. సప్తగిరి కాలనీ తో పాటు పలు డివిజన్ లలో మొక్కలు నాటారు . మార్కండేయ కాలనీ లోని ఆస్తి పన్ను మధింపు చేయడం , సవరించడంలో భాగంగా భవనాల కొలతలు నమోదు చేసుకున్నారు . రామగుండం నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకట స్వామి , ఆర్ ఐ శంకర్ రావు , ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మధుకర్ , ఎం ఐ ఎస్ ఆపరేటర్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.





# కందుకూరులో ఏబీవీపీ నగర కమిటీ ఎన్నిక

**కందుకూరు నగర కార్యదర్శిగా గంగవరం వినయ్ ను నియామకం**

**మహేశ్వరం ప్రతినిధి (క్రైమ్ మిర్రర్):** మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు నగర ముఖ్య కార్యకర్తల సమావేశం కందుకూరు మండల కేంద్రం లో నిర్వహించారు ఈ కార్యక్రమానికి రాష్ట్రీయ కలాంమంచ్ మణికంఠ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ పునర్నిర్మాణమే లక్ష్యంగా జ్ఞానం, శీలం, ఏకత,సిద్ధాంతాలతో జాతీయ భావాలు నింపుతున్న అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ 1949జూలై 9న ఏర్పడి 75సంవత్సరాలకాలంగా దేశంలో విద్యార్థుల మధ్య ఉన్నదని అన్నారు విద్యారంగ సమస్యల పరిష్కారమే కాకుండా దేశభక్తిని పెంచే మరెన్నో ఉద్యమాలు చేస్తూ ప్రపంచం లోనే అతిపెద్ద విద్యార్థి సంస్థగా నిలిచిందని అన్నారు. అనంతరం నూతన కార్యదర్శి గా పులిమామిడి గ్రామానికి చెందిన గంగవరం వినయ్ ను ప్రకటించడం జరిగింది, పాధ్యక్షులుగా అమరేందర్,ధరణి, సంయుక్త కార్యదర్శి లుగా కిరణ్, వరుణ్,ఎ. శివ,దినేష్,రాంచరణ్, కార్యవర్గ సభ్యులుగా నందు, మహేష్, విశ్వనాథ్, ఆకాష్, అచూత్, ప్రణీత్, జశ్వంత్, వినయ్, ఎస్ ఎఫ్ డి కన్వీనర్ గా మణికంఠ, కళామంచ్ కన్వీనర్ గా కార్తీక్, ఎస్ ఎఫ్ ఎస్ కన్వీనర్ గా సాయి తేజ, క్రీడా కన్వీనర్ గా మని లను ప్రకటించారు.ఈ కార్యక్రమం లో జిల్లా హాస్టల్ కన్వీనర్ జ్యోతిప్రసాద్ నగర అధ్యక్షులు వెంకటేశ్ సార్ కందుకూరు నగర పూర్వ కార్యదర్శి భాను ప్రసాద్.విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా చేనేత దినోత్సవం...!

**జగిత్యాల జిల్లా బ్యూరో (క్రైమ్ మిర్రర్):** జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా గొల్లపల్లి మండల,పట్టణ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని పద్మశాలి సంఘ భవనం లో ఘనంగా నిర్వహించారు.మండల సంఘం సమావేశం నిర్వహించిన అనంతరం పద్మశాలి ల ఆరాధ్య దైవం మార్కండేయ స్వామి చిత్రపటానికి పూల మాల వేసి మగ్గం నేశారు.మానవాళికి మన రక్షణకు బట్టలు నేసిన చేనేత రంగం ఆర్థిక సంక్షోభం లో ఉందని చేనేత కార్మికుల ఆదుకోవడానికి ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపాలన్నారు సంఘ ఐక్యతకు పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి మండల ప్రధాన కార్యదర్శి అంకం భూమయ్య, చెందోలి మాజీ సర్పంచ్ అలిశెట్టి రవీందర్,రాపల్లి మాజీ ఎంపిటిసి కొక్కుల భూమయ్య, మాజీ ఉపసర్పంచ్ ఒడ్నాల ఆంజనేయులు,పట్టణ అధ్యక్షులు చౌటపల్లి తిరుపతి,ప్రధాన కార్యదర్శి అందె లక్ష్మణ్,కోశాధికారి అంకం లింబాద్రి,ఉపాధ్యక్షులు ఎనగందుల శంకర్,మార్కెట్ డైరెక్టర్ కొక్కుల జలంధర్ వివిధ గ్రామాల అధ్యక్ష, కార్యదర్శులు,సంఘ సభ్యులు పాల్గొన్నారు.






## యువకుల పై కత్తులు, కర్రలతో కాంగ్రెస్ గుండాల దాడి...!

**జగిత్యాల జిల్లా బ్యూరో (క్రైమ్ మిర్రర్):** గొల్లపల్లి మండల కేంద్రంలో గత నాలుగు రోజుల క్రితం కాంగ్రెస్ పార్టీ నాయకుల అనుచరులు ఓర్శు విజయ్, ఇడగోటి సురేందర్, వేముల వంశీ, ఇడగోటి తిరుపతి అనే వ్యక్తులు దండ్ల శ్రీనివాస్, ఓర్సూ రాజు కుమార్, ఓర్శూ ఆంజనేయులు పైన కత్తులతో దాడి చేసి తీవ్రంగా గాయపరిచి హత్యయత్నం చేశారు, దండ్ల శ్రీనివాస్ జగిత్యాల ప్రైవేటు ఆసుపత్రి లో ప్రాణ పాయ స్థితిలో ఉన్నాడు, బాధితులు స్థానిక ఎస్ ఐ కృష్ణ సాగర్ రెడ్డి కి పిర్యాదు చేసిన పట్టించుకోకుండా కాంగ్రెస్ నాయకుల అండదండలతో నిర్లక్ష్యంగా వ్యవహరించిన్నట్లు బాధిత కుటుంబాల వారు ఆరోపిస్తున్నారు.ఓర్శు విజయ్ గతంలో ఓ ప్రతిపక్ష నాయకుని ఇంటిపై దాడి చేసిన కేసులో ప్రధాన నిందితుడు. ప్రతిపక్ష నాయకులు పై దాడి చేసిన మా కాంగ్రెస్ పాలనలో మాకు ఏం జరగదు అని రెచ్చిపోయి మరి దాడులు చేస్తున్నారు.పోలీసులు సైతం అధికార పార్టీకి కొమ్ముకాస్తున్నారని,ఎస్సై అధికార పార్టీ వర్గానికి మాత్రమే సపోర్ట్ చేస్తున్నాడని, పేద ప్రజలకు బాధితులకు న్యాయం చేయడం లేదని పలు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. స్థానిక మండల కేంద్రంలో గత నాలుగు రోజుల క్రితం జరిగిన సంఘటనలో కూడా ఎస్సై పట్టించుకోకపోవడంతో గురువారం ఒడ్డేర సంఘం ఆధ్వర్యంలో బాధిత కుటుంబాలు పోలీస్ స్టేషన్ ఎదుట బైఠాయించి ధర్నా నిర్వహించారు. పోలీస్ ఉన్నతధికారులు ధర్మపురి సిఐ వచ్చి నిందితున్ని అరెస్ట్ చేస్తామని హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు.

## వడ్డే పల్లి ఎం పి ఎస్ లో ఏక్ ఫేడ్ -మాకే నామ్ అమ్మ పేరు పై మొక్కను నాటిన: అటల్ శాఖ డి ఆర్ ఓ రాములు

**క్రైమ్ మిర్రర్, నాంపల్లి:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అటవీ శాఖ ఆధ్వర్యంలో వన మహోత్సవం ఏక్ ఫేడ్ -మాకే నామ్ నిర్వహించే కార్యక్రమంలో అమ్మ పేరు పై ఒక మొక్క నాటడం లో భాగంగా నాంపల్లి మండలం పరిధిలోని మండల ప్రాథమిక పాఠశాల వడ్డేపల్లి లో అమ్మ పేరు పై అటవి శాఖ డి ఆర్ ఓ రాములు, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు వెంకన్న తో కలిసి మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో అటవి శాఖ బీట్ ఆఫీసర్ లావణ్య, ఉపాధ్యాయులు కిరణ్ కుమార్ లక్ష్మి తదితరులు పాల్గొనడం జరిగింది.



# విధులు మరిచి మద్యం విందులో మునిగిన విద్యుత్ అధికారులు





**సంస్థాన్ నారాయణపూర్, ఆగష్టు 07( క్రైమ్ మిర్రర్):** ఆత్మకూర్ (యం ), మోత్కూర్, గుండాల మండలాల విద్యుత్ శాఖ అధికారులు తమ విధులను మరచి మద్యం విందులో పాల్గొన్న ఘటన స్థానికంగా కలకలం రేపుతో%శీ%ది. ఔట్సోర్సింగ్ ఉద్యోగులతో పాటు మూడు మండలాలకు చెందిన అసిస్టెంట్ ఇంజనీర్లు ( ఏఈలు), మోత్కూర్ ఏడిఈతో పాటు ఇతర అధికారులు గురువారం విధులకు డుమ్మా కొట్టి చౌటుప్పల్ సమీపంలోని సరళ మైసమ్మ దేవాలయ ప్రాంగణంలోని పిఆర్ఆర్ ఫంక్షన్ హాల్లో గోవిందులో పాల్గొన్నారు. ఈ విందు విద్యుత్ శాఖకు చెందిన కాంట్రాక్టర్లు ఏర్పాటు చేసినట్లు సమాచారం. ఇందులో పలువురు అధికారులు మద్యం సేవించి, తందనాలు ఆడి హల్లాబుల్లా చేసినట్లు తెలుస్తుంది. వారు విధులకు హాజరు కాలేదని ప్రశ్నించినప్పుడు, తమకు భువనగిరిలో మీటింగ్ ఉందని కార్యాలయ సిబ్బందిని చెప్పించారని తెలుస్తుంది. కానీ భువనగిరి ఎస్ఇ కార్యాలయాన్ని సందర్శించగా, ఏమి మీటింగ్ లేదని స్పష్టత ఇచ్చారు. దీంతో అసలు కథ బయటపడింది. విద్యుత్ కార్యాలయల వద్ద కాళి కుర్చీలు, తాళం వేసిన గదులు చూసి స్థానికులు అనుమానంతో ముమ్మరంగా వెతికారు. చివరకు పిఆర్ఆర్ ఫంక్షనాల్లో దావత్ జరుగుతుండగా వారు పట్టుబడినట్లు సమాచారం. విషయం బయటపడడంతో అక్కడున్న అధికారులు హడావుడిగా విందును వదిలేసి పారిపోయినట్లు చెబుతున్నారు.

### చర్యలు తీసుకోవాలంటూ స్థానికుల డిమాండ్

ఈ ఘటనపై స్థానికులు తీవ్రంగా స్పందిస్తున్నారు. ప్రజాసేవలో ఉండాల్సిన అధికారులు విధులను విస్మరించి, తాగునీటి విందులకు వెళ్లడాన్ని ఖండించారు. విచారణ జరిపి బాధ్యుల పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.



## నాంపల్లి కేజీబీవీ లో అమ్మ పేరు పై మొక్కలను నాటిన: అటవి శాఖ డి ఆర్ ఓ రాములు

**క్రైమ్ మిర్రర్, నాంపల్లి:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అటవీ శాఖ ఆధ్వర్యంలో వన మహోత్సవం ఏక్ ఫేడ్ -మాకే నామ్ నిర్వహించే కార్యక్రమంలో అమ్మ పేరు పై ఒక మొక్క నాటడం లో భాగంగా నాంపల్లి కస్తూరిబా కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో అమ్మ పేరు పై అటవి శాఖ డి ఆర్ ఓ రాములు, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ అరుణ తో కలిసి మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో అటవి శాఖ బీట్ ఆఫీసర్ లావణ్య, నాంపల్లి కస్తూరిబా గాంధీ విద్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగింది.

## కారు ఢీకొని మహిళా మృతి

**మద్దిరాల క్రైమ్ మిర్రర్:** మద్దిరాల మండలం పోలుమల్ల గ్రామ స్టేజి వద్ద కారు ఢీకొని వల్లపు సోమనరసమ్మ 55 సంవత్సరాలు సంఘటన స్థలంలోని మృతి చెందారు. కారు డ్రైవర్ అతివేగంగా అజాగ్రత్తగా నడిపి ఢీ కొట్టినాడు. ఆమె స్వగ్రామం తొర్రూరు మండలం అరిపిరాల గ్రామం తల్లిని చూడడానికి తల్లిగారు ఊరైన పోలుమల్ల గ్రామానికి వస్తు రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. మృతురాలి మనవడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై వీరన్న తెలిపారు.

## అభివృద్ధి పనుల్లో ఎలాంటి జాప్యం లేకుండా పూర్తి చేయాలి

**గండిపేట(క్రైం మిర్రర్):** రాజేంద్రనగర్ నియోజకవర్గం మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని పద్మశాలిపురంలో అభివృద్ధి పనులలో భాగంగా నూతనంగా ప్రారంభమవుతున్న సుమారు 66 లక్షల రూపాయల సీసీ రోడ్డు పనులను రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్జీ, డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి పర్యటించి పరిశీలించారు. జీహెచ్‌ఎంసీ, జలమండలి అధికారులతో, పార్టీ నాయకులతో కలిసి పర్యవేక్షించారు. అదే విధంగా పూర్తిస్థాయిలో బస్తీలలో పర్యటిస్తూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు అడిగి తెలుసుకోవడం జరిగింది. దాదాపు బస్తీ మొత్తం సుమారు 10 కనెక్టింగ్ రోడ్లు వేయబడుతున్న సీసీ రోడ్డుల పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ నాణ్యత లోపాలు లేకుండా సకాలంలో నిర్ణిత సమయంలో పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. రానున్న వినాయక చవితి పండుగను దృష్టిలో ఉంచుకోని త్వరగా పనులను పూర్తి చేయాలని చర్యలు చేపట్టాలని కార్పొరేటర్ అధికారులకు తెలపడం జరిగింది. ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పన ధ్యేయంగా అహర్నిశలు కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈ నర్సింహ్మామూర్తి, వర్క్ ఇన్‌స్పెక్టర్ రాహుల్, సీనియర్ నాయకులు బుచ్చిరెడ్డి, అవినాష్, బొల్లా రామకృష్ణ, రాజ్‌కుమార్, నర్సింహ్మారెడ్డి, పాండు, మల్లికార్జున్, రాజు, వర్ధన్‌రెడ్డి, సతీ, జగన్, సారంగ, వెంకటేష్, ప్రవీణ్, కృష్ణారెడ్డి, శ్రీకాంత్, శంకర్‌రెడ్డి, పోలిశెట్టి పుల్లయ్య, ఎస్‌ఎఫ్‌ఏ జాష్వా తదితరులు పాల్గొన్నారు.



# సొంతూరుకు వెళ్లి వచ్చే సరికి ఇల్లు గుల్ల

**గండిపేట(క్రైం మిర్రర్):** ఊరికి వెళ్లి వచ్చె సరికి ఇంటిని గుల్ల చెసిన సంఘటన నార్సింగి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ హైదర్షాకోట్‌లో గోగుల శ్రీధర్‌రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి ఉంటున్నాడు. ఈ నెల 3వ తేదీన సొంతూరు వరంగల్ జిల్లా నర్సంపేట మండలం, ముగ్ధంపూర్ గ్రామంలో బోనాలు ఉండడంతో కుటుంబ సభ్యులతో కలిసి వెళ్లాడు. బెడ్‌రూమ్, కిచెన్, ప్రధాన తలుపులు సహా ఇంటి అన్ని తలుపులు భద్రంగా లాక్ చేసి వెళ్లారు. గురువారం హైదర్షాకొటలొని తమ సొంత ఇంటికి వచ్చి చూసే సరికి ప్రధాన తలుపుకు తాళం వేసి ఉన్నప్పటికి ఇతర తలుపులు పగిలిపోయి ఉన్నాయన్నారు. కుటుంబ సభ్యులు ఇంట్లోకి ప్రవేశించి అల్మారాను పరిశీలించగా అందులో భద్రపరిచిన 26 తులాల బంగారు ఆభవరణాలతో పాటు 4.50 లక్షల నగదు కనిపించలేదన్నారు. వెంటనే బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. క్లూస్ టీమ్‌ను రంగంలోకి దింపి తనిఖీలు చేపట్టారు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# అక్రమ గంజాయి రవాణా ముఠా అరెస్ట్



**నల్లగొండ నిఘా ప్రతినిధి(క్రైమ్ మిర్రర్):** భార్డర్లు దాటి రాజధాని ఢిల్లీకి గంజాయి రవాణా చేస్తున్న ముఠా ను నల్లగొండ జిల్లా పోలీసులు పట్టుకున్నారు. నల్లగొండ డిఎస్పీ శివరాంరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం, ఎ1 మొనిస్ అలియాస్ రాహుల్ మిశ్ర, ఎ2 బబ్లు అలియాస్ బబ్లునగర్, ఎ3 నూర్ మొహమ్మద్ అలియాస్ రాజా లను పట్టుబడి చెయ్యగా, ఎ4 జమీల్, ఎ5 మంగల్, ఎ6: భాను, ఎ7: కన్హాయి అధికారిలు పరారిలో ఉన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మికంగా తీసుకొన్న మాదకద్రవ్యాల నిర్మూలనలో భాగంగా, చిట్యాల ఎస్ఐ రవి కుమార్, తన సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ మల్లేష్, కానిస్టేబుల్ వెంకన్నలతో కలిసి, చిట్యాల పట్టణంలో పెట్రోల్లింగ్ విధులు నిర్వహిస్తుండగా, తెల్లవారుజామున సుమారు 5 గంటల సమయంలో, విజయవాడ వైపు నుండి హైదరాబాద్ వైపుగా వెళ్తున్న ఒక హెూండా సిటీ కారు, చిట్యాల పట్టణంలోని సుజన ధియేటర్ సమీపంలో, రోడ్డు పక్కన అనుమానస్పదంగా ఆపి ఉంచగా, వెంటనే ఎస్ఐ తన సిబ్బందితో కలిసి, కారు వద్దకు వెళ్లి కారులో ఉన్న ముగ్గురు వ్యక్తులను కిందికి దించి, ఇక్కడ ఎందుకు ఉన్నారని వివరాలు అడుగుతుండగా, ఆ ముగ్గురు వ్యక్తులు పారిపోవడానికి ప్రయత్నించారు. అందులో ఒకరిని పట్టుబడి చేయగా మిగిలిన ఇద్దరు పారిపోయారు. అదే సమయంలో పైలట్ చేస్తున్న స్విఫ్ట్ డిజైర్ కారు రావడంతో, అది కూడా వీరిదేనని ఆపుటకు ప్రయత్నించగా, పోలీస్ సిబ్బంది మీదికి, కారును ఎక్కించే ప్రయత్నం చెయ్యడంతో, కారు వెనుక నుండి పోలీసులు, లాటితో కొట్టగా కారు వెనుక అద్దం పగిలిపోయింది. పట్టుపడి చేసిన వ్యక్తిని విచారించగా, తాము గంజాయిని తిస్కోని పోతున్నామని చెప్పాడు. ఇట్టి విషయాన్ని నార్కెట్పల్లి సీఐ నాగరాజుకి తెలపగా, సిబ్బందితో వచ్చి చుట్టుపక్కల పోలీస్ స్టేషన్ ను అలెర్ట్ చేశారు. మరొక కారును కట్టంగూర్ ఎస్ఐ తన పోలీస్ స్టేషన్ పరిధిలో గుర్తించాడు. దీంతో అనుమానం వచ్చి ఆపి ఉన్న కారును తనిఖి చేయగా, అందులో ఎక్కువ మొత్తంలో గంజాయి ఉండటంతో, సీఐ, ఎస్సై వారిని పట్టుబడి చేసి మూడో వ్యక్తిని, గంజాయి గురించి, పారిపోయిన వ్యక్తుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. తన పేరు నూర్ మొహమ్మద్ అని ఇక్కడి నుంచి పారిపోయిన వ్యక్తులు బబ్లు, జమీల్, మంగల్, భాను, కన్హాయి అధికారి అని తెలిపాడు. మొనిస్ అలియాస్ రాహుల్ మిశ్ర అనే వ్యక్తి తమ ఆరుగురిని ఢిల్లీలో ఉన్న కాశ్మీర్ గెట్ వద్దకు పిలిచి, ఆంధ్రప్రదేశ్ నుండి గంజాయి తిస్కోని రావాలని, అందుకు గాను ఒక్కొక్కరికి ఇరవై వేల రూపాయలు ఇస్తానని చెప్పి, వారందరికి మూడు కార్లు ఇచ్చాడని చెప్పారు. మొనిస్‌ఏరాహుల్ మిశ్ర ఆదేశాల మేరకు, ఆరుగురు వ్యక్తులు మూడు కార్లలో ఢిల్లీ నుండి రోడ్డు మార్గం గుండా, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర మీదుగా, తెలంగాణ లోకి ప్రవేశించి, అక్కడి నుంచి ఆంధ్రప్రదేశ్ లో ఉన్న అనకాపల్లి ప్రాంతానికి వెళ్లి, అక్కడ మొనిస్ అలియాస్ రాహుల్ మిశ్ర ముందే చెప్పి ఉంచిన గుర్తు తెలియని వ్యక్తులు ఇచ్చిన గంజాయిని తీసుకుంటారు. ఆరుగురు వ్యక్తులు కలిసి రెండు కార్లలో, గంజాయిని నింపుకొని, అందులో ఒక కారు గంజాయి ఉన్న రెండు కార్లకు పైలట్ గా తిరిగి, మూడు కార్లు అక్కడి నుంచి రోడ్డు మార్గంలో ఢిల్లీకి చేరుకొని, అక్కడ మొనిస్ అలియాస్ రాహుల్ మిశ్ర ఆదేశాల మేరకు మూడు కార్లను ఒక పార్కింగ్ స్థలంలో వదిలేస్తారు. ఆరుగురిలో నలుగురు వ్యక్తులు అక్కడి నుంచి వెళ్ళిపోగా, మిగిలిన బబ్లు, జమీల్, కాశ్మీర్ గేట్ అక్షరధాం వద్ద గుర్తు తెలియని వ్యక్తులకు గంజాయిని అమ్ముతారు. వీరు ఇలా గత కొంత కాలంగా గంజాయి రవాణా చేస్తూ, ఎప్పటిలాగే అనకాపల్లి సమీపంలోని ఒరిస్సా బోర్డర్ లో, సుమారు 500 కేజీల గంజాయిని కొనుగోలు చేసి, హెూండా సిటీకార్లో 250 కేజీలు, మారుతీ సియాజ్ కారులో 250 కేజీలు నింపుకొని, రాత్రి ప్రారంభమై, తెల్లవారుజామున చిట్యాల పట్టణంలోని సుజన ధియేటర్ సమీపంలో, చిట్యాల పోలీసులు హెూండా సిటీ కారులో, 250 కేజీల గాంజా, పైలట్ చేస్తున్న మారుతీడిజైర్ కారు పట్టుబడి చేశారు. ఇట్టి విషయమై చిట్యాల పోలీసులు వారిపై కేసులు నమోదు చేసి రిమాండ్ కు తరలిస్తారు. అక్రమ గంజాయి, మాదకద్రవ్యాలు సరఫరా చేసినా, అమ్మినా, ఎవరైనా వినియోగించినా, వాడినా ఉపేక్షించేది లేదని ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మాదకద్రవ్య వినియోగంపై, ప్రత్యేక దృష్టి పెట్టి ఉక్కుపాదంతో అణిచివేస్తామని, ఎంతటి వారినైనా ఉపేక్షించమని, యువత మాదకద్రవ్యాలకు అలవాటుపడి భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని, గంజాయి, సరఫరా, అమ్మే వ్యక్తుల పైనే కాకుండా, సేవించి, వినియోగించే వ్యక్తులపైన చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని ఎస్పీ అన్నారు.




## జాతీయ చేనేత దినోత్సవ సందర్భంగా చిట్టిపోలు ధనంజయ్య కు రాష్ట్ర అవార్డు

**చిట్యాల, ఆగష్టు 07(క్రైమ్ మిర్రర్):** నల్లగొండ జిల్లా చిట్యాల మండలం సుంకనపల్లి గ్రామానికి చెందిన చేనేత కార్మికుడు చిట్టిపోలు ధనుంజయ్య కు శ్రీ ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ అవార్డుకు ఎంపికయ్యాడు. ఈ అవార్డు హైదరాబాదులో చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేతుల మీదుగా ఈ అవార్డు అందుకున్నాడు. తన నైపుణ్య మొగ్గంపై నేసిన పోచంపల్లి డబల్ ఇక్కత్ చీరకు శ్రీ ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ రాష్ట్ర అవార్డు దక్కింది. ఈ యొక్క కార్యక్రమంలో కుటుంబ సభ్యులు పద్మశాలి కుల సంఘం సభ్యులు చేనేత కార్మికులు పాల్గొనడం జరిగింది

## జిల్లా విద్యాధికారిని మర్యాదపూర్వకంగా కలిసిన స్కోప్ సంస్థ ప్రతినిధులు

**చౌటుప్పల్, ఆగస్టు 07, (క్రైమ్ మిర్రర్):** గ్రామీణ ప్రాంతాల నుంచి జిల్లాలో అన్ని మండల కేంద్రాలలో అన్ని ప్రభుత్వ, ప్రవేట్ పాఠశాలలో బాల్య వివాహాలు నిర్మూలన, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, డ్రాప్ అవుట్ విద్యార్థుల నిర్మూలన తదుపరి కార్యక్రమాలపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నట్లు జిల్లా స్కోప్ సంస్థ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ సోమ నరసయ్య, మండల కోఆర్డినేటర్ బి నరసింహరాజు, సంస్థ ప్రతినిధులు కే యాదయ్య, అశ్విని లు డీఈవో సత్యనారాయణ దృష్టికి తీసుకెళ్లారు. స్కోప్ సంస్థ ప్రతినిధులు జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా డీఈవో ను కలిసి, తాము చేసిన ప్రోగ్రాముల పై వినతి రూపంలో అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ... స్కోప్ సంస్థ ప్రతినిధులు చేస్తున్న కార్యక్రమాలను ఆయన అభినందించినట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు. రానున్న రోజుల్లో ఇదేవిధంగా స్కోప్ సంస్థ ప్రతినిధులు ముమ్మరంగా ప్రచారాలు నిర్వహించాలని డీఈవో కోరినట్లు తెలిపారు. తమ కార్యక్రమాలపై డీఈవో అభినందించడం స్కోప్ సంస్థ ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు.





## చిన్నారుల రాఖీ... తెలిపిన అద్భుత సందేశం..

**మర్రిగూడ(క్రైమ్ మిర్రర్):** మండలంలోని రాంరెడ్డిపల్లి ప్రాథమిక ఉన్నత పాఠశాల, ఉపాధ్యాయులు విద్యార్థులు కలిసి సమాజానికి సందేశం ఇచ్చే విధంగా స్వంతంగా రాఖీలను తయారు చేశారు. ఆడపిల్లను పుట్టనిద్దాం, బ్రతకనిద్దాం, ఎదగనిద్దాం, చదవనిద్దాం.. ప్రభుత్వ బడిని కాపాడుకుందాం మన పిల్లల్ని చేర్పిద్దాం అనే సందేశాలతో, రాఖీలను తయారు చేసి అందరిని అబ్బురపరిచారు. పాఠశాల విద్యార్థులు తాహసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో మునయ్య, ఎంఈఓ బిట్టు శ్రీనివాస్, ఎస్సై కృష్ణారెడ్డి, ప్రత్యేక అధికారి వెంకటేశ్వర్లు, మర్రిగూడ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కళా శ్రీనివాస్, అంజయ్యలకు రాఖీ కట్టారు. చిన్నారులను ఆశీర్వదించిన అధికారులు, వారు సృజనాత్మకతతో రాఖీలు తయారు చేయడానికి సహకరించిన, వెంకటేశ్వర్లు, రత్న కుమారిలను అభినందించారు.

## ఏబీవీపీ ఆధ్వర్యంలో ముందస్తు రాఖీ వేడుకలు

**- నగర కార్యదర్శి పేట సాయి ఆధ్వర్యంలో**

**క్రైమ్ మిర్రర్, మహాదేవ్ పూర్ ప్రతినిధి:** మహాదేవపూర్ శాఖ ఆధ్వర్యంలో ముందస్తు రక్షాబంధన్ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో విభాగ్ ప్రచారక్ విఘ్నేష్ మాట్లాడుతూ విద్యార్థులందరూ కూడా సోదర భావంతో ముందుకు పోవాలని మరియు ప్రతి ఒక్కరూ సహాయం చేస్తే ముందుకు పోవాలి అదే విధంగా నువ్వు నాకు రక్ష నేను నీకు రక్ష మన ఇద్దరం ఈ దేశానికి రక్ష అంటూ విద్యార్థులు అందరు కూడా దేశం మీద ప్రేమతో సభాజం పట్ల గౌరవంతో ముందుకు వెళ్లాలి రక్షాబంధన్ అనే కార్యక్రమం అనేది కేవలం ఒక రోజుతో చేసేది కాదు జీవితాంతం ఒకరికొకరు తోడుగా ఉంటూ వెళ్లే గొప్ప సాంప్రదాయం మన భారతదేశంలో ఉంది భారతీయులందరూ కూడా మన యొక్క సాంప్రదాయాలను పాటిస్తూ సమాజం పట్ల ఈ దేశం పట్ల బాధ్యతగా ముందు ముందుకు పోవాలని తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో నగర కార్యదర్శి పేట సాయి, వినయ్, సాయిరాం, భరత్ విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు



# ఘనంగా శ్రీ మార్కండేయ పద్మశాలి ట్రస్ట్ ఆవరణలో జాతీయ చేనేత దినోత్సవం

**గండిపేట(క్రైం మిర్రర్):** రాజేంద్రనగర్ సర్కిల్ మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని భవన ఋషి కాలనీలో శ్రీ మార్కండేయ పద్మశాలి ట్రస్ట్ భవనం ఆవరణలో జాతీయ చేనేత దినోత్సవం పురస్కరించుకొని ఘనంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ పద్మశాలి ఉపాధ్యక్షులు ఏర్వ సత్యనారాయణ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. తెలంగాణ పద్మశాలి సహాయ కార్యదర్శి కాశీగారి యాదగిరి పద్మశాలి జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చేనేత శ్రామికుల శ్రమ అనన్యసామాన్యమన్నారు. వారి చేతి నైపుణ్యంతోతయారయ్యే వస్త్రాలు మన సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకలుగా నిలుస్తాయన్నారు. ఈ రంగాని ప్రోత్సహించడానికి ప్రభుత్వం కాదు, సమాజం అంతటా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. యువత ఈ రంగంలో ఆసక్తి కనబరిచేలా చైతన్యం కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ పద్మశాలి సహాయ కార్యదర్శి దొంగత రాజు, ఉస్మామూరి విజయ్‌కుమార్, రంగారెడ్డి జిల్లా చేనేత ప్రధాన కార్యదర్శి సామల యాదయ్య, జిల్లా పద్మశాలి యువజన అధ్యక్షులు కొంపల్లి జగదీష్, ట్రస్ట్ ప్రతినిధులు బిర్రు రాధాకృష్ణ, స్థానికులు ఏర్వ కుమారస్వామి,




నర్సింహ్మా, దస బాలరాజ్, సంగ్గిశెట్టి లక్ష్మణ్, దసపతి భిక్షపతి, గంజి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం బాధ్యతగా భావించాలి





**బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ బి.శరత్‌చంద్ర**

**గండిపేట(క్రైం మిర్రర్):** ప్రతి ఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం బాధ్యతగా భావించాలని బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ బి.శరత్‌చంద్ర సూచించారు. కమీషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేటివ్ ఆదేశాల మేరకు 100 రోజుల ప్రణాళిక ఒక మార్పు అభివృద్ధికి మలుపు కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్పొరేషన్ పరిధిలోని 16వ డివిజన్‌లోని లక్ష్మినర్సింహ్మస్వామి కాలనీలో తడి, పొడి, హానికర చెత్తపై ప్రజలకు అవగాహన కల్పించారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ క్లీనింగ్ ప్రక్రియను పరిశీలించి అవసరమైన సలహాలు, సూచనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈఈ జి.యాదయ్య, ఏఈఈ వి.రాజ్‌కుమార్, జి.వెంకటరెడ్డి, వార్డు ఆఫీసర్, బిల్ కలెక్టర్లు, వర్క్ ఇన్‌స్పెక్టర్లు, ఆర్పీలు, శానిటరీ జవాన్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

**గండిపేట(క్రైం మిర్రర్):** ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు కోట్లాది రూపాయలను అభివృద్ధి పనులను నిర్వహిస్తున్నామని రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్ అన్నారు. రాజేంద్రనగర్ డివిజన్ పరిధిలో గురువారం పలు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. మొత్తం 78 లక్షల అంచనా వ్యాయంతో ఈ పనులను చేపట్టనున్నారు. రాజేంద్రనగర్ డివిజన్ బుద్వేల్ వివిధ వార్డులలో 59.30 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు, ప్యాచ్ వర్క్స్ శంకుస్థాపన చేశారు. అలాగే బుద్వేల్ చింతల్ బస్తీలో రూ.18 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేశారు. ఆయన మాట్లాడుతూ అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో తేవాలని అధికారులను ఆదేశించారు. సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ వాటికి శాశ్వత పరిష్కారాలు చూపించేందుకు నిధులను మంజూరు చేయించి అభివృద్ధి పరుస్తున్నామన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఉన్నా నేరుగా తన దృష్టికి




తీసుకురావాలన్నారు. వాటికి శాశ్వత పరిష్కారాలు చూపించేందుకు తాము ఎల్లప్పుడు సిద్ధంగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ అర్చన జయప్రకాష్, దేవిడ్ దయానంద్, పడమటి శ్రీధర్ రెడ్డి, శ్రవణ్, సాయి మాలిక్, నాయకులు, కార్యకర్తలు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామీణ అభివృద్ధి ప్రాజెక్టుల మూల్యాంకరణాన్ని బలపరిచేందుకు వివిధ రాష్ట్రాలతో ఎన్ఐఆర్డీపీఆర్ అవగాహన ఒప్పందం

**గండిపేట(క్రైం మిర్రర్):** రాజేంద్రనగర్‌లోని జాతీయ గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ సంస్థ(ఎన్ఐఆర్డిపిఆర్) ఒక కీలక శిక్షణా కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించి దీన్ దయాల్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్య యోజన(డిడియూ%-%జీకేవై) కింద గ్రామీణ అభివృద్ధి కార్యక్రమాల ప్రాజెక్ట్ మూల్యాంకన వ్యవస్థను మెరుగుపరచేందుకు పది రాష్ట్రాల ప్రతినిధులతో అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. ఈ కార్యక్రమం రాజేంద్రనగర్‌లోని ఎన్ఐఆర్డిపిఆర్ క్యాంపస్‌లో జరిగింది. ఇందులో అరుణాచల్ ప్రదేశ్, త్రిపురా, జమ్మూ అండ్ కాశ్మీర్, తమిళనాడు, కర్ణాటక, నాగాలాండ్, అస్సాం, ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల సీనియర్ అధికారులు పాల్గొన్నారు. ఎన్ఐఆర్డిపిఆర్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ జి.నరేంద్రకుమార్ మాట్లాడుతూ ఈ అవగాహన ఒప్పందాల ద్వారా ప్రాజెక్ట్ మూల్యాంకన ప్రక్రియ మరింత సులభతరం అవుతుందన్నారు. పాల్గొన్న రాష్ట్రాల్లో గ్రామీణ నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు సమర్థవంతంగా అమలయ్యేలా చేస్తామన్నారు. అలాగే నైపుణ్యాభివృద్ధి ప్రాజెక్టులకు గుణాత్మకమైన,



పారదర్శకమైన మూల్యాంకన వ్యవస్థను ఏర్పరచడం అవసరమని ఆయన పేర్కొన్నారు. డిడియూ%-%జీకేవై 2.0కు జాతీయ స్థాయి ప్రాజెక్ట్ అప్రైజల్ ఏజెన్సీగా ఎన్ఐఆర్డిపిఆర్ విధేయతనను మళ్లి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్%-% ప్రాజెక్ట్ అప్రైజల్ సతీష్‌కుమార్, మేరీ థామస్, శశికుమార్ తదితరులు పాల్గొన్నారు.



## మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ ఆదర్శ కాలనీలో జాతీయ చేనేత దినోత్సవం

**గండిపేట(క్రైం మిర్రర్):** రాజేంద్రనగర్ సర్కిల్ మైలర్ దేవ్ పల్లి డివిజన్‌లోని ఆదర్శ కాలనీ లో జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా ఆదర్శ చేనేత సహకార సంఘం అధ్యక్షులు పున్న కృష్ణయ్య ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏర్వ సత్యనారాయణ ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,చేనేత పేత రంగాన్ని పునరుజ్జీవింప చేయాలంటే యువత ఈ రంగంలోకి రావాలి. ప్రభుత్వాలు మరింత ప్రోత్సాహక చర్యలు చేపట్టాలి. చేనేతకు చెందిన ప్రతి ఒక్కరి జీవన ప్రమాణాలను మెరుగుపర్చే విధంగా కార్యక్రమాలు ఉండాలి. సాంప్రదాయ వస్త్రాల తయారీలో చేనేతకారులు పోషించే పాత్ర అనన్యసమానమైనది, అని తెలిపారు. ఈ కార్యక్రమం లో తెలంగాణ పద్మ శాలి సంఘం సహాయ కార్యదర్శులు కాశీగారి యాదగిరి, దొంత రాజు, రంగారెడ్డి జిల్లా పద్మ శాలి సంఘం యువజన అధ్యక్షులు కొంపల్లి జగదీష్, ఏర్వ కుమారస్వామి, సంగ్గి శెట్టి లక్ష్మణ్, దస బాలరాజ్, వడిగా చర్ల మల్లేష్ దోర్నాల ప్రేమ్ కుమార్,చేనేత కార్మికులు పాల్గొన్నారు.

# ద్రామాలొద్దు..డిక్లరేషన్ అమలు చేయండి

**ముస్లిం రిజర్వేషన్ల కోసమే కాంగ్రెస్ జంతర్ మంతర్ వద్ద ధర్నా..**

**రంగారెడ్డి జిల్లా బిజెపి పార్టీ ప్రధాన కార్యదర్శి వై.శ్రీధర్**



**గండిపేట(క్రైం మిర్రర్):** బీసీ రిజర్వేషన్లపై ద్రామాలొద్దని..దమ్ముంటే కామారెడ్డి డిక్లరేషన్ అమలు చేయాలని రంగారెడ్డి జిల్లా బిజెపి పార్టీ ప్రధాన కార్యదర్శి వై.శ్రీధర్ డిమాండ్ చేశారు.కాంగ్రెస్ నాయకులకు చిత్తశుద్ధి ఉంటే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని సవాల్ విసిరారు.ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయలేక..బీజేపీని బద్నాం చేస్తామంటే ఊరుకోబోమన్నారు.చిత్తశుద్ధి ఉంటే..ఇచ్చిన మాట ప్రకారం 42 శాతం రిజర్వేషన్లు పూర్తిగా బీసీలకే ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఇప్పటికైనా కాంగ్రెస్ నేతలు డ్రామాలు ఆపాలనన్నారు.తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిందని..అందుకే బీసీ రిజర్వేషన్ల పేరుతో మరోసారి నాటకాలాడుతోందన్నారు.ఎన్నికలొచ్చిన ప్రతిసారీ.. కాంగ్రెస్ ఇలాంటివి ఎత్తులు వేయడం సాధారణమేనని వై.శ్రీధర్ ఎద్దేవా చేశారు.ఢిల్లీలో కాంగ్రెస్ బీసీ ధర్నా అందులో భాగమేనన్నారు.అందుకే కాంగ్రెస్ ధర్నాకు బీసీల మద్దతు కరువైందన్నారు.కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌లో బీసీలకు పూర్తిగా 42 శాతం రిజర్వేషన్లను అమలు చేస్తామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిందన్నారు.తీరా చూస్తే బీసీ బిల్లు పేరుతో అందులో 10 శాతం రిజర్వేషన్లను వ ు ు న ి ం ల క ు కట్టబెట్టాలనుకుంటోందన్నారు.మిగిలిన 32 శాతం రిజర్వేషన్లను మాత్రమే బీసీలకు ఇవ్వాలనుకుంటోందని...వాస్తవానికి మోదీ ప్రభుత్వం ఇప్పటికే బీసీలకు 27 శాతం రిజర్వేషన్లను అమలు చేస్తోందన్నారు.కాంగ్రెస్ తెచ్చిన బీసీ బిల్లు వల్ల బీసీలకు ఒరిగేది 5 శాతం రిజర్వేషన్లు మాత్రమేనని...బీసీ బిల్లు ముసుగులో ముస్లింలకు 10 శాతం రిజర్వేషన్లు అమలు చేసేందుకు సిద్ధమయ్యారని వై.శ్రీధర్ ఆరోపించారు.అసలు ఇది బీసీ డిక్లరేషన్ కానేకాదని...ముమ్మాటికీ ముస్లిం డిక్లరేషన్ మాత్రమేనని విమర్శించారు.రాజ్యాంగం మత పరమైన రిజర్వేషన్లకు విరుద్ధమన్నారు.బీసీలకే పూర్తిగా 42 శాతం రిజర్వేషన్లను అమలు చేస్తేనే మద్దతిస్తామని స్పష్టం చేశారు.

## విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన పెంపొందించడం ఎంతో అవసరం

**మణికొండ మున్సిపాలిటీ వీఆర్4యూ మేనేజింగ్ ట్రస్టీ అందె లక్ష్మణ్‌రావు**

**గండిపేట(క్రైం మిర్రర్):** విద్యార్థులకు చిన్ననాటి నుంచే ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన పెంపొందించడం ఎంతో అవసరమని మణికొండ మున్సిపాలిటీ వీఆర్4యూ మేనేజింగ్ ట్రస్టీ అందె లక్ష్మణ్‌రావు పేర్కొన్నారు. చారిటబుల్ ట్రస్ట్ సహకారంతో సొసైటీ ఫర్ సైబర్ సెక్యూరిటీ కౌన్సిల్ సభ్యులు సీతా వద్దేరే, సైబరాబాద్ పోలీస్ ట్రాఫిక్ ట్రైనింగ్ ఇన్ అధికారులు వి.నవీన్‌చారి, మల్లేశ్వరరావు, మస్తాన్ వలి, స్థానిక పోలీస్ శివ నాగేశ్వర్ తదితరుల ఆధ్వర్యంలో మణికొండ ప్రభుత్వ జిల్లా పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు నిరంజన్ తోడ్పాటుతో విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు బిస్కెట్ ప్యాకెట్లు అందించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ కోశాధికారి దిలీప్ కక్కడ్, ట్రస్ట్ సభ్యురాలు సుమనలిని, ఉపాధ్యాయులు రాహుఫ్, శివరామ్, రజనీ, స్వాతి, అనుపమ, రవీందర్, విజయ్, సత్యం తదితరులు పాల్గొన్నారు.



# గ్రామపంచాయతీ వాటర్ ట్యాంకర్ బోల్తా..తప్పిన పెనుప్రమాదం

**మునుగోడు (క్రైమ్ మిర్రర్ ప్రతినిధి) :** గ్రామ పంచాయతీ ట్రాక్టర్ వాటర్ ట్యాంకర్ శేషు (కొండి) ఇరిగిపోయి బోల్తాపడిన ఘటన గురువారం మునుగోడులో చోటుచేసుకుంది..వివరాల్లోకి వెళితే మునుగోడు గ్రామ పంచాయతీ లో పనిచేస్తున్న యువకుడు వాటర్ ట్యాంకర్ తీసుకొని చిట్యాల రోడ్డులో గల స్మశానవాటిక దగ్గరకు వెళ్తున్న సమయంలో బ్రిడ్జి మూలమలుపు వద్ద శేష ఇరిగి రోడ్డుకు అడ్డంగా బోల్తాపడింది.ఆసమయములో అటుగా వాహనాలు రాకపోవడంతో పెద్ద ప్రమాదం సంభవించలేదు అని వాహనదారులు ఊపిరిపీల్చుకున్నారు..వాహనం నడిపిన గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న యువకుడికి ఎలాంటి ప్రమాదం సంభవించలేదు..వాహనం సరిగా వుందా లేదా అని చూసుకోకపోవడం నిర్లక్ష్యం ద్వారానే ప్రమాదం జరిగిందని గ్రామస్థులు అంటున్నారు.సీనియారిటీ బట్టి వాహనాలకు డ్రైవర్లను కేటాయించి,.ప్రమాదాలు జరుగకుండా గ్రామ పంచాయతీకి సంబంధించిన వాహనాలు అన్ని రిపేర్ చేయించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు..

## జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా గ్రీన్ గ్రోవ్ విద్యార్థులు చేనేత పరిశ్రమ సందర్శన.

**సంస్థాన్ నారాయణపురం,ఆగస్టు 07(క్రైమ్ మిర్రర్):** భారతీయ సంస్కృతిలో ఒక ముఖ్యమైన భాగం చేనేత పరిశ్రమ జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా స్థానిక సంస్థాన్ నారాయణపురంలోని గ్రీన్ గ్రోవ్ పాఠశాల విద్యార్థులను చేనేత పరిశ్రమపై అవగాహన కోసం సందర్శన చేశారు.ఉపాధ్యాయులు విద్యార్థులకు చేనేత అనేది వస్త్రాలను నేయడానికి ఉపయోగించే ఒక నైపుణ్యం అని మరియు చేనేత రంగం గ్రామీణ ప్రాంతాలలో చాలా మందికి ఉపాధి కల్పిస్తుంది అని తెలిపారు.ఈ సందర్భంగా చైర్మన్ బండి వీణ అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ..నిజమైన భారతీయ సంస్కృతికి నిదర్శనం చేనేత వస్త్రాలు అని చేనేత పరిశ్రమను ప్రోత్సహించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏ.ఓ. మురళి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# పోరు బిడ్డ రాసాల వెంకటేష్ ఆశయాల కోసం ప్రతి ఒక్కరూ పనిచేయాలని



**వెంకటేష్ మృతదేహానికి నివాళులర్పించిన సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ**

**భువనగిరి, ఆగష్టు 07(క్రైమ్ మిర్రర్):** బస్వపూర్ గ్రామంలో నిరంతరం పేద ప్రజల సమస్యలే తన సమస్యలుగా భావించి ప్రజల కోసం పనిచేసిన పోరు బిడ్డ రాసాల వెంకటేష్ ఆశయాల కోసం ప్రతి ఒక్కరూ పనిచేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, మాజీ శాసనమండలి సభ్యులు చెరుపల్లి సీతారాములు అన్నారు. బస్వాపురం గ్రామంలో మాజీ సర్పంచ్ గా ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దిన ఘనత సిపిఎం పార్టీ కే దక్కిందని అలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేయడంలో వెంకటేష్ పాత్ర ముందుండేదని వారు అన్నారు. కూలి రైతు వ్యవసాయ మహిళా హక్కుల కోసం జరిగే పోరాటాలలో ముందుండి నడిపించేవాడని వారు అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం డివిజన్ కార్యదర్శిగా రైతుల సమస్యలపై అనేక పోరాటాలు చేసిన చరిత్ర వెంకటేష్ కు ఉందని వారు గుర్తు చేశారు. బస్వాపూర్ రిజర్వాయర్ సాధనలో రిజర్వాయర్ లో భూములు కోల్పోతున్న ప్రజలకు భూములు ఇప్పించడంలో వారి పట్ల నిలబడి పోరాటాలు చేయడంలో వెంకటేష్ పాత్ర కీలకమని వారు అన్నారు. గ్రామంలో పేద బడుగు బలహీన వర్గాలకు ఎలాంటి సమస్యలు వచ్చినా నేనున్నా అని ముందుండి వారి సమస్యల పరిష్కారం కోసం ముందు నడిచిన నాయకుడని వారు అన్నారు. వెంకటేష్ మరణం సిపిఎం ప్రజాసంఘాలకు బసవపురం గ్రామ శాఖకు తీరని లోటని వారి ఆశయాల కోసం గ్రామ శాఖ నాయకత్వం యాదాద్రి భువనగిరి జిల్లా నాయకత్వం ముందుండి పనిచేయాలని వారు పిలుపునిచ్చారు. వీరితోపాటు రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండి అబ్బాస్ సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్, రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ బట్టుపల్లి అనురాధ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజు, కల్లూరి మల్లేశం దాసరి పాండు, జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి, దయ్యాల నరసింహ, మాయ కృష్ణ, సిర్పంగి స్వామి, గడ్డం వెంకటేష్, మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య, మండల కార్యదర్శివర్గ సభ్యులు ఎదునూరి మల్లేష్, కొండ అశోక్,అన్నంపట్ల కృష్ణ, కొండమడుగు నాగమణి, మాజీ ఎంపీటీసీ దయ్యాల లక్ష్మి, మాజీ సర్పంచ్ గునుగుంట్ల శ్రీనివాస్ ,శాఖ కార్యదర్శి మచ్చ భాస్కర్, మద్దెపురం బాలనరసింహ, ఉడుత విష్ణు, ఎండి బాబు, ప్రజాసంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# యథేచ్ఛగా అక్రమ మట్టి రవాణా, ప్రభుత్వ ఆదాయానికి గండి

**ఉదాసీనంగా వ్యవహరిస్తున్న సంబంధిత శాఖల అధికారులు**

**పెద్దపల్లి జిల్లా క్రైమ్ మిర్రర్ ఆగస్టు 7 న్యూస్:** పెద్దపల్లి, ఆగష్టు 07: పెద్దపల్లి మండలం తుర్కల మద్దికుంట రెవెన్యూ శివారు నుండి గత కొన్ని రోజులుగా కొంతమంది అక్రమార్కులు ప్రభుత్వం అనుమతి లేకుండా, వే బిల్స్ లేకుండా యథేచ్ఛగా అక్రమ మట్టి రవాణా చేస్తున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. స్థానిక అధికార పార్టీ చెందిన నాయకులు మరియు అధికారుల ప్రోద్బలంతోనే అక్రమార్కులు ఈ అక్రమ మట్టి దందా నిర్వహిస్తున్నారనే పలు అనుమానాలు రేకెత్తిస్తున్నాయి. ప్రభుత్వ పనుల ఫ్లెక్సీల పేరుతో అక్రమ మట్టి వ్యాపారం ప్రక్కదారి పడుతోందనే ఆరోపణలు కూడా మెండుగా ఉన్నాయి. తుర్కల మద్దికుంట రెవెన్యూ శివారు గుట్టలు అక్రమార్కులకు వరంగా మారాయన్న పలు విమర్శలు లేకపోలేదు. ఈ మట్టి దందా వ్యాపారం అక్రమార్కులకు మూడు పువ్వులు ఆరు కాయలుగా కొనసాగుతోందనే విమర్శలు వస్తున్నాయి. సంబంధిత శాఖల అధికారుల పర్యవేక్షణ లేకపోవడం వలనే జిల్లాలో ఈ అక్రమ మట్టి మాఫియా విజృంభిస్తోందనే ఆరోపణలు వస్తున్నాయి.



ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టడంలో తెర వెనుక అధికార పార్టీ నాయకులు, సంబంధిత శాఖల అధికారుల ప్రోత్సహిస్తున్నట్టుగానే కనబడుతోంది. సంబంధిత శాఖల అధికారులకు సమాచారం ఇచ్చినా, ఫిర్యాదులు చేసినా గాని అధికారులు చర్యలు తీసుకోవడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత విభాగాల అధికారులు స్పందించి ఏవైనా చర్యలు చేపడుతారా....? లేదా....?వేచి చూడాల్సిందే....!



## కార్పొరేటర్ సతీష్ గౌడ్ కు రాఖీ కట్టిన బ్రహ్మకుమారీలు

**బాలానగర్, ఆగస్ట్ 07 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గం, మూసాపేట సర్కిల్ ఫతేనగర్ డివిజన్ లో రాఖీ పండుగను పురస్కరించుకుని గురువారం ఈశ్వరి విశ్వవిద్యాలయం బాలానగర్ శాఖ బ్రహ్మకుమారీలు రాఖీ పండుగ తోబుట్టువుల మధ్య ఆత్మీయ అనుబంధానికి ప్రతీకగా నిలుస్తాయని ఫతేనగర్ డివిజన్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ కు బ్రహ్మకుమారి మాధవి రాఖీ కట్టి రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సుధాకర్ గుప్తా పాల్గొన్నారు.

## బాలానగర్ పోలీస్ స్టేషన్ నూతన డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ గా సక్రామ్ బాధ్యతలు

**బాలానగర్, ఆగస్ట్ 07 (క్రైమ్ మిర్రర్) :** సైబరాబాద్ కమిషనరేట్ బాలానగర్ జోన్ పోలీస్ స్టేషన్లకు నూతన డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ గా బి. సక్రామ్ బాధ్యతలు స్వీకరించారు. 2012 బ్యాచ్ కు చెందిన పోలీసు అధికారి అయిన సక్రామ్, గతంలో ఈ స్థానంలో ఉన్న డిఐ నాగిరెడ్డి సీఐడీకి బదిలీ కావడంతో ఈ నియామకం జరిగింది. బుధవారం సక్రామ్ తన విధులను ప్రారంభించారు. సక్రామ్ డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ గా స్టేషన్ లోని నేరాల నివారణ కార్యకలాపాలను, కేసుల దర్యాప్తును పర్యవేక్షిస్తారు. పోలీసు సిబ్బందితో సమన్వయం చేసుకుంటూ శాంతిభద్రతలను కాపాడటమే తన ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. గత దశాబ్దకాలంగా పోలీసు శాఖలో పనిచేస్తున్న సక్రామ్, ఇంతకు ముందు నార్సింగ్గి, కేపీహెచ్బీ, చౌదరిగూడెం, రాయదుర్గం వంటి కీలక పోలీస్ స్టేషన్లలో సబ్ - ఇన్స్పెక్టర్ గా పనిచేశారు. తన సుదీర్ఘ అనుభవంతో బాలానగర్ పరిధిలో నేరాలను అరికట్టి, ప్రజలకు మెరుగైన భద్రత కల్పించేందుకు కృషి చేస్తానని సక్రామ్ తెలిపారు.

